క్లుప్తంగా

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న పీడీ విద్యాసాగర్

ఎచ్చెర్ల: ఎంఎంఎస్‌లకు సంబంధించి రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని డీఆర్‌డీఏ పీడీ డీవీ విద్యాసాగర్ తెలిపారు. ఎచ్చెర్ల వెలుగు కార్యాలయంలో ఏసీక్లస్టర్ లెవెల్ మండలాలకు సంబంధించిన పుస్తక తనిఖీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశాలు, రుణాలు, రికవరీలు, విధులు వంటి పుస్తకాలను ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామ్మూర్తి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసి ఎస్‌డీసీ


ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌డీసీ పద్మావతి

రణస్థలం: ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను కొవ్వాడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బి.పద్మావతి రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

చోరీపై కేసు నమోదు

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని చినబొందిలీపురం రవితేజ అపార్ట్‌మెంటులో జరిగిన చోరీపై కేసు నమోదు చేశామని రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. అపార్ట్‌మెంట్‌లో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్న ఆర్.భూషణరావు ఇంట్లో లేని సమయం చూసి మంగళవారం అర్ధరాత్రి దొంగలు చొరబడ్డారు. మూడు తులాల బంగారం, తొమ్మిది తులాల వెండి వస్తువులు అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ తెలిపారు.

పోస్టల్ సూపరింటెండెంట్‌కు వినతి


శ్రావణ్‌కుమార్‌ను కలసిన ఎన్ఎఫ్‌పీఈ నాయకులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్‌గా పి.శ్రావణ్‌కుమార్ విధుల్లో చేరిన సందర్భంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్(ఎన్ఎఫ్‌పీఈ) సంఘం జిల్లా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు యు.వి.రమణ, కె.గణపతిలు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న నెట్వర్క్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాలం చెల్లిన కంప్యూటర్స్, ప్రింటర్లను మార్చాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటేష్, నందికేశ్వరరావు, పాత్రో, చంద్రమోహన్, చిన్నారావు, గురున్న తెనేశ్వరరావు పాల్గొన్నారు.

47 ఏళ్లకు వయోపరిమితి పెంచాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ ఉద్యోగాల కోసం జనరల్ నిరుద్యోగులకు నిర్దేశించిన వయోపరిమితి వయసును 47 ఏళ్లకు పెంచాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఒకప్రకటన విడుదల చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2 నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో జీవోనంబర్ 109ని సవరించాలని కోరారు.

ఫిర్యాదులు వెంటనే పరిష్కరించండి


మాట్లాడుతున్న తహసీల్దార్ వేణుగోపాలరావు

జి.సిగడాం: గ్రామ సచివాలయాలకు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు, ఆర్జీలు తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సర్వే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే సర్వే చేసిన గ్రామాల్లో హద్దురాళ్లు ఏర్పాటు చేశామన్నారు. డిప్యూటీ తహసీల్దార్లు ఎస్.నిర్మల, హనుమంతురావు, కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

షిర్డీసాయికి విశేష పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొందిలీపురం సాయిదర్బార్‌లో గురువారం సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో స్వామికి ఉదయం కాగడ హారతి, వస్త్రాలంకరణసేవ, పుష్పాలంకరణ సేవ జరిగింది.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం


మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- 99 శాతం హామీలు నెరవేర్చాం
- కళ్లేపల్లి పీహెచ్‌సీ శంకుస్థాపనలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యానికే అధిక ప్రాధాన్యమిచ్చామని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నాలుగున్నరేళ్లలో ప్రజలు మన్నలు పొందారని చెప్పారు. రూ.2 కోట్ల 60 లక్షలతో శ్రీకాకుళం మండల పరిధిలోని కళ్లేపల్లిలో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చామన్నారు. 99శాతం హామీలను అమలు చేశామని తెలిపారు. డబ్బులు వృథా చేస్తున్నామంటూ హేళన చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు అవే పథకాలు ప్రవేశపెట్టడానికి పేర్లు మార్చుతున్నారని దుయ్యబట్టారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ముందంజలోనే ఉందన్నారు. రాష్ట్రం విడిపోయాక అనుభవం ఉన్న చంద్రబాబుకు 2014లో అధికారం కట్టబడితే మహిళా సంఘాలతో పాటు అన్ని వర్గాలను మోసం చేశారని దుయ్యబట్టారు. అదే మహిళా సంఘాలకు సీఎం జగన్ మూడు దఫాల్లో వడ్డీ రాయితీ అందించి ఆదుకున్నారని గుర్తు చేశారు. టీడీపీ నేతలకు, ఎల్లో మీడియాకు అభివృద్ధి కనిపించడం లేదన్నారు. నాడు నేడు తర్వాత పాఠశాలలు ఎలా మారాయో బేరీజు వేసుకోవాలన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల దేశవ్యాప్తంగా ఉందన్నారు. చంద్రబాబుకు అధికారం కట్టబెడితే ప్రజల సొమ్ము జన్మభూమి కమిటీ సభ్యుల ఖాతాల్లోకి వెళ్తుందని, అదే జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం కట్ట బెడితే ప్రజల ఖాతాల్లోకి వెళ్తుందని, ఈ విషయాన్ని ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. పొరటున చంద్రబాబుకు ఓటు వేసినా బోడిగుండే మిగులుతుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ పైసా లంచం లేకుండా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో చెప్పుకోడానికి నవరత్నాలు ఉన్నాయని, టీడీపీ ప్రభుత్వ హయాంలో చెప్పుకోవడానికి 600 హామీలతో మోసగించే మ్యానిఫెస్టో మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. కళ్లేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తయితే 7 పంచాయతీలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందుతాయని చెప్పారు. కుక్కకాటుకు, పాముకాటుకు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సింగుపురం పీహెచ్‌సీకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.

వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావులు మాట్లాడుతూ మరోసారి మోసగించేందుకు టీడీపీ నేతలు తిరుగుతున్నారని, వారిని నమ్మవద్దన్నారు. అభివృద్ధి ప్రదాత మంత్రి ధర్మాన ప్రసాదరావును మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళ్లేపల్లి సర్పంచ్ గంగు నాగరత్నం, గంగు నరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి, పార్టీ నాయకులు మూకళ్ల జయానంద్, చల్లా రవికుమార్, అల్లు లక్ష్మీనారాయణ, చిట్టి రవికుమార్, బాణ కిషోర్, లోలుగు శ్రీనివాసరావు, తంగి చంద్రశేఖర్, మూకళ్ల సుగుణ, యూనియన్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు


శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు


విద్యార్థులకు రక్త పరీక్షలను నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎచ్చెర్ల: పొన్నాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దుప్పలవలస అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు హెల్త్ అసిస్టెంట్ ఇప్పిలి చిట్టిబాబు గురువారం ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థుల నుంచి రక్తం సేకరించి మలేరియా, రాపిడ్, డయాగ్నస్టిక్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా ఉదయం మంచు ఉండటం వల్ల దగ్గు, గొంతునొప్పి వచ్చే అవకాశం ఉందన్నారు. రాత్రి నిద్రపోయేటప్పుడు దోమల నుంచి రక్షించుకునే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంటువ్యాధుల బారిన పడకుండా జగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం విఫ్స్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.దేవేంద్రరావు, ఆరోగ్య పర్యవేక్షకులు ఆర్.సురేష్ పాల్గొన్నారు.

కళ్లేపల్లిలో తాత్కాలిక పీహెచ్‌సీ భవనం ప్రారంభం


తాత్కాలిక వైద్య సేవల భవనాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ

శ్రీకాకుళం రూరల్: కళ్లేపల్లి గ్రామంలో తాత్కాలిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని డీఎంహెచ్‌ఓ బొడ్డేపల్లి మీనాక్షి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీ పనులకు శంకుస్థాపన జరిగిందని, పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా రైతు భరోసా కేంద్రంలో వైద్యసేవలు అందిస్తామని చెప్పారు. ఇక వైద్య సేవలకు సింగుపురం పీహెచ్‌సీకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. చుట్టుపక్కల ఏడు పంచాయతీల ప్రజలు ఇక్కడే వైద్య సేవలు పొందవచ్చన్నారు. ఇప్పటికే 14 మంది సిబ్బంది నియమించామని, అందులో ఇద్దరు వైద్యులు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, బాణ కిషోర్, మూకళ్ల జయానంద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పతివ్రతా ధర్మాలు పాటించాలి


శాంతమ్మను సత్కరిస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: స్త్రీకి పతివ్రతా ధర్మాచరణే ఆదర్శనీయమైనదని పిలకా శాంతమ్మ అన్నారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో జరుగుతున్న వాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా అనసూయ-సీతమ్మల ధర్మ సంవాదంపై గురువారం ప్రసంగించారు. అనంతరం వక్తను సత్కరించారు. కార్యక్రమంలో మందుల మోహనరావు, స్వామి, డాక్టర్ సనపల నారాయణమూర్తి, ఎం.రామారావు, పి.ప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, సీత, సరస్వతి, భారతి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

అవినీతిని వ్యతిరేకించండి


ర్యాలీ నిర్వహిస్తున్న విజిలెన్స్, సచివాలయ సిబ్బంది

శ్రీకాకుళం క్రైమ్ : దేశవ్యాప్తంగా అవినీతిని వ్యతిరేకించండి.. దేశానికి అంకితమై ఉండండి అనే నినాదంతో విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. విజిలెన్సు అవగాహన వారోత్సవాల్లో భాగంగా ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ఎ.సురేష్‌బాబు ఆదేశాల మేరకు రామలక్ష్మణ కూడలి నుంచి సూర్యమహల్ కూడలి వరకు వార్డు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఈ ర్యాలీ చేపట్టారు. అవినీతి నిర్మూలన ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో విజిలెన్సు డీఈఈ సత్యనారాయణ, ఏజీ సురేష్, ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గుర్తించిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులతో అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణాలు శరవేగంగా జరగాలన్నారు. విద్యుత్ సమస్యలు అధిక ఉన్న ప్రాంతాల్లో వైర్లు మార్పు, ట్రాన్స్‌ఫార్మ‌ల ఏర్పాటు వంటి పనులు చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ పనులన్నీ రెండు నెలల్లో పూర్తికావాలని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామ సచివాలయానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి రూ.20 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని, ప్రజలకు అత్యవసరమైన ప్రతీ పనిని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు సీతంనాయుడు, సూర్యనారాయణ, ఎంపీడీఓ రమణమూర్తి, జేఈలు కూర్మనాథం, రామారావు, విద్యుత్‌శాఖ ఏఈలు శ్రీనివాసరావు, శ్రీనివాస సాహు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు పాల్గొన్నారు.

నాలా వసూలుపై దృష్టి సారించాలి

ఎల్.ఎన్.పేట: నాలా వసూళ్లపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించాలని తహసీల్దార్ ఆర్.అప్పలరాజు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు వినియోగించే వారి వద్ద నుంచి నాలా వసూలు చేయాలన్నారు. నాలా వసూలు విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమగ్ర భూ రీసర్వే కోసం రెవెన్యూ గ్రామాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 10వ తేదీ నాటికి సర్వే పూర్తిచేయాలన్నారు.

ఎన్‌సీసీలో చేరిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థినులు


ఎంపికైనవారికి సూచనలిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, తదితరులు

- కళాశాల చరిత్రలో తొలిసారిగా 48 మంది చేరిక

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు మరో చరిత్రను లిఖించారు. 72 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కళాశాలలో మొదటసారిగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ)లో విద్యార్థినులు ప్రవేశాలు పొందారు. 14వ ఆంధ్రా బెటాలియన్ పరిధిలో ఉన్న తమ కళాశాలలో చదువుతున్న బాలికలు దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలనే పట్టుదలతో ఉన్నారని పేర్కొంటూ.. ఎన్‌సీసీ సీనియర్ వింగ్ ప్రవేశాలకు అవకాశం కల్పించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవల బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్ బెనర్జీ అధికారికంగా అనుమతులు మంజూరు చేశారు.

పూర్తయిన ఎంపికల ప్రక్రియ..

ఎన్‌సీసీ సీనియర్ వింగ్‌లో ప్రవేశాలకు గురువారం కళాశాల మైదానంలో బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో ప్రావీణ్యతా పరీక్షలు జరిపారు. ప్రతిభ ఆధారంగా 48 మందిని ఎంపికచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, సీనియర్ వింగ్ సుబేదార్లు బి.ఎస్.రావు, రవికుమార్, కేర్ టేకర్లు ఎన్.పావని(కామర్స్), వరలక్ష్మి(హిస్టరీ), ఎన్‌సీసీ అధికారి డాక్టర్ వై.పోలినాయుడు పాల్గొన్నారు.


ఎంపికలకు హాజరైన విద్యార్థినులు

ఆరోగ్య గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కుప్పిలి గ్రామ సచివాలయం-1 పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం యూనిట్‌గా 50 ఏళ్లు దాటిన వారి వివరాలు సర్వే నిర్వహించి, అనంతరం ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందించాలన్నారు. రోగులకు మందులు అందజేశారు. ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలిని రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బల్లాడ జనార్దనరెడ్డి, సర్పంచ్ బల్లాడ హిందుమతి, వైద్యాధికారి డాక్టర్ వి.కిశోర్, నాయకులు బల్లాడ వెంకటఅప్పారావు, బల్లాడ నాగిరెడ్డి పాల్గొన్నారు.

నగరప్పాలెం గ్రామంలో..

రణస్థలం: ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉద్దేశమని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని రణస్థలం-2 గ్రామ సచివాలయ పరిధిలోని నగరప్పాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన వస్తుందన్నారు. గ్రామాలకు వైద్యులు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, మండల నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు కరిమజ్జి రమణ, గ్రామ నాయకులు కలిశెట్టి భద్రయ్య, కరిమజ్జి మహేష్, లంక రమణ, రౌతు రమణ తదితరులు పాల్గొన్నారు.


రణస్థలం: నగరప్పాలెంలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న సాయికుమార్

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ

పొందూరు: సత్యసాయి జిల్లాలో అక్టోబర్ 28 నుంచి 30 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14, 17, 19 జూడో పోటీల్లో తాడివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గొల్లపల్లి నీలిమకు రజత పతకం, కొత్తకోట నితిన్, కూన విశరామరాజులకు కాంస్య పతకాలు సాధించారని హెచ్ఎం బల్ల కంటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ధవల పెంటయ్య తెలిపారు. విద్యార్థులను రాష్ట్ర జూడో సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి పైడి సునీత, పాఠశాల కమిటీ చైర్మన్ ప్రసాదరావు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఆమదాలవలస: రామచంద్రపురం గ్రామం సమీపంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై.కృష్ణ గురువారం తెలిపారు. వంశధార నదీ తీరం చెవ్వాకులపేట వద్ద నుంచి ఆమదాలవలస వైపు ఇసుకను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నామన్నారు. మండలంలోని పొన్నాంపేట గ్రామానికి చెందిన పొన్నాన అప్పలనాయుడు, సైలాడకి చెందిన పొన్నాడ అప్పలసూరి, చిట్టివలస గ్రామానికి చెందిన సీర సంజీవరావుకు చెందిన ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత


ఎచ్చెర్ల: రెయ్యమ్మకు పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ రాజేష్‌కుమార్


రణస్థలం: పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ ప్రసన్న

రణస్థలం: మండలంలోని జే.ఆర్.పురం గ్రామానికి చెందిన ఆర్.అప్పలసత్యం అనారోగ్యంతో విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ ఎస్.జ్ఞానప్రసన్న గురువారం విశాఖకు వెళ్లి అప్పలసత్యంకు వితంతు పింఛన్ అందజేశారు.

విశాఖకు వెళ్లి..

ఎచ్చెర్ల: లావేరు గ్రామానికి చెందిన వృద్ధురాలు రెయ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ రాజేష్‌కుమార్ గురువారం ఆస్పత్రికి వెళ్లి పింఛన్ సోమ్మును అందజేశారు.

ఆధ్యాత్మికతతో ఆనందం


విఠలేశ్వరరావును సత్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక ప్రపంచంలో ఆనందం పొందవచ్చని జిల్లా అదనపు ఎస్పీ పాండురంగ విఠలేశ్వరరావు అన్నారు. నగరంలోని విశాఖ-బీ కాలనీలో షిరిడీసాయి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బా బా 756వ సామూహిక సప్తాహ పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మధు విలేకరి మాట్లాడుతూ 14 ఏళ్లుగా సప్తాహ పారాయణలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం సాయి సప్తాహ వేడు కల్లో షిరిడి సాయి, శిష్యులు, భక్తులు వేషధారణలు వేసిన వారిని సత్కరించా రు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్, ఎస్.జోగినాయుడు, ఆలయ అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు, కమిటీ ట్రెజరర్ భవా నీ, జేసీఐ అధ్యక్షుడు మణిశర్మ, హారికా కన్‌స్ట్రక్షన్స్ అధినేత హారికా ప్రసా ద్, కమిటీ ప్రతినిధులు సాంబశివరావు, శ్రీనివాసరావు, కృష్ణమోహన్, మల్లిబాబు, వెంకట్, శివశంకర్ పాల్గొన్నారు.